మహిళ లు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ చెక్కులను అందజేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, ఆగస్టు 30: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మహిళలు స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని తిరుమల గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి స్వశక్తి సంఘాల అధ్యక్షులు, సంబంధిత అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో వంద ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆర్టీసీకి అవసరమైన బస్సులను మహిళాసంఘాల ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. సమావేశంలో సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, ఫిషరీస్ డైరెక్టర్ ప్రియాంక, ఆర్డీవో రామ్మూర్తి, సిద్దిపేట, కరీంనగర్, హన్మకొండ జిల్లాల గ్రామీణాభివృద్ధి అధికారులు, మెప్మా పీడీలు పాల్గొన్నారు.

మత్స్యశాఖపై మంత్రి సమీక్ష

హుస్నాబాద్ నియోజకవర్గంలో మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమం తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులతో హస్నాబాద్ ఐవోసీ భవనంలోని ఆర్డీవో కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. కోహెడ మండలం శనిగరం ప్రాజెక్టు వద్ద గల మత్స్య విత్తన అభివృద్ధి కేంద్రాన్ని పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం హుస్నాబాద్‌లోని రిటైర్డ్ ఉద్యోగులు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హుస్నాబాద్ ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఎస్సీల వర్గీకరణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందున రాష్ట్రంలోనూ వర్గీకరణ సులభతరమయ్యేలా అసెంబ్లీలో తీర్మానం చేయించాలని వినతిపత్రంలో కోరారు. ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటస్వామి, బత్తుల చంద్రమౌళి, బొజ్జ హరీశ్, హరికిషన్, సంపత్ కుమార్, అశోక్, వెంకన్న, రాజమౌళి, ఎల్లయ్య, కొమురయ్య, సంపత్, యాదగిరి, దేవేందర్, రవి, ఆదిమల్లయ్య, రాజు, గణేశ్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్‌స్పాట్లు గుర్తించాలి

- గణేశ్ మండపాల వద్ద ప్రత్యేక నిఘా
- నిమజ్జనం చేసే చెరువులు, కుంటలను సందర్శించాలి
- సమీక్షలో పోలీస్ కమిషనర్ అనురాధ

సిద్దిపేట, ఆగస్టు 30 : రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్ల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ అనురాధ పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సీపీ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ అనురాధ మాట్లాడుతూ ప్రతి రోజూ ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్‌లో భాగంగా వాహనాల తనిఖీ చేపట్టాలన్నారు. బ్లాక్ స్పాట్ల వద్ద సైనింగ్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రాత్రిపూట వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగల దృష్ట్యా శాంతి కమిటీ మిటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. వినాయక మండల ఆర్గనైజర్లతో ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయాలన్నారు. వినాయకులను నిమజ్జనం చేసే చెరువు, కుంటలను సంబంధిత అధికారులతో కలిసి సందర్శించాలన్నారు. పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. సమీక్షలో ఏసీపీలు మధు, పురుషోత్తంరెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ రవీందర్, శ్రీనివాస్, సుమన్ కుమార్ పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న సీపీ అనురాధ, హాజరైన అధికారులు

టెన్త్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి

బేగంపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడి ఉద్యోగ విరమణలో పాల్గొన్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

రాయపోల్, ఆగస్టు 30 : విద్యార్థులు కష్టపడి 'పది' పరీక్షలో వందశాతం ఉత్తీర్ణతను సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి అధ్యక్షతన సోషల్ టీచర్ శ్రీనివాస్‌రెడ్డి ఉద్యోగవిరమణలో ఆయన పాల్గొన్నారు. సిబ్బంది సన్మానించారు.

ఉన్నత చదువులు చదవాలి

గజ్వేల్, ఆగస్టు 30 : ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవాలని డాక్టర్ భాస్కర్ అన్నారు. శుక్రవారం ఏటిగడ్డ కిష్టాపూర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలు, కంప్యూటర్ డెస్క్ టేబుల్స్‌ను బహూకరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజానికి సేవ చేస్తూ, అందరిలో ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతి విద్యార్థి కష్టాలను దిగమించి ఉన్నత లక్ష్యంతో చదివితే తప్పకుండా విజయం సాధిస్తారన్నారు. పట్టుదలతో చదవాలని అప్పుడే లక్ష్యం నెరవెరుతుందన్నారు. అనంతరం డాక్టర్ భాస్కర్‌ను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. హెచ్‌ఎం కరీముద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడికి వీడ్కోలు

హుస్నాబాద్‌రూరల్, ఆగస్ట్ 30 : మండలంలోని పోతారం(ఎస్) పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గుగులోతు శంకర్ నాయక్ ప్రమోషన్‌పొంది బదిలీపై వెళ్తున్న సందర్భంగా శుక్రవారం తోటి ఉపాధ్యాయ బృందం సన్మానించి, వీడ్కోలు పలికారు. ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఉపాధ్యాయులు సంపత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, అనిత, స్వప్న, సరిత, వనలత ఉన్నారు.

అమ్మవారి దీవెనలతో సుభిక్షంగా ఉండాలి

హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

వెండిపూల హారంతో ఎల్లమ్మ ఆలయానికి వస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ దంపతులు

హుస్నాబాద్, ఆగస్టు 30 : భక్తుల పాలిట కొంగుబంగారమైన శ్రీరేణుకా ఎల్లమ్మ తల్లి దీవెనలతో హుస్నాబాద్ నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో మెలగాలని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ అన్నారు. శుక్రవారం వెండితో చేయించిన పూలహారాన్ని అమ్మవారికి అందజేసేందుకు సతీమణి డాక్టర్ షమిత, కుమారుడు ఇంద్రనీల్‌బాబు, కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేశారు. వెండిపూల హారాన్ని తలపై మోసుకొని వచ్చి దంపతులిద్దరూ అమ్మవారికి అలంకరింపజేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సతీశ్‌కుమార్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, మాజీ ఎంపీపీలు లకావత్ మానస, మాలోతు లక్ష్మీ, ప్రభాకర్‌రెడ్డి, కొత్త వినీత, అనిత, మాజీ జడ్పీటీసీ భూక్య మంగ, మార్కెట్ మాజీ చైర్మన్ రజనీతిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

2న బేస్‌బాల్ క్రీడాకారుల ఎంపిక

వర్గల్, ఆగస్టు 30 : వచ్చేనెల 2న గజ్వేల్‌లో జరిగే బేస్‌బాల్ క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు సిద్దిపేట జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు నిమ్మరం గారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలోని వేలూర్‌లో బాస్‌బాల్ జిల్లా ప్రధానకార్యదర్శి మధుయాదవ్‌తో కలిసి సమావేశంలో మాట్లాడారు. సెప్టెంబర్ 2న గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో గల సెయింట్ మేరీస్ విద్యానికేతన్‌లో ఈ ఎంపిక పోటీలు ఉంటాయని తెలిపారు. వివరాలకు 984849152, 7981923779లను సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

చౌదర్‌పల్లిలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దాతలు

వర్గల్, ఆగస్టు 30 : మండలంలోని చౌదర్‌పల్లి ప్రభుత్వ పాఠశాలో దాతలు జూపల్లి శ్రీనివాస్‌రెడ్డి, గొడుగు స్వామి, జంగం రమేశ్, ఆంజనేయులు సంయుక్తంగా కలిసి విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్‌గౌడ్, ఉపాధ్యాయులు జయ్‌పాల్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కుట్టుమిషన్ అందజేత

సిద్దిపేట టౌన్, ఆగస్టు 30 : కుకునూర్‌పల్లి చెందిన నిరుపేద మహిళ పద్మకు కుటుంబ జీవనోపాధికి సిద్దిపేట వాసవి వనితాక్లబ్ శుక్రవారం కుట్టు మిషన్‌ను అందజేసింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు వాణి మాట్లాడుతూ గందె భార్గవి, దీపక్‌ల సహకారంతో కుట్టు మిషన్ అందజేశామన్నారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కృష్ణవేణి, వీరేశం, అనిత, తదితరులు పాల్గొన్నారు.

గోసేవలో వనితాక్లబ్

కృష్టాష్టమి పండుగను పురస్కరించుకోని సిద్దిపేట వాసవి వనితాక్లబ్ సభ్యులు స్థానిక గోశాలలో శుక్రవారం గోసేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆవులకు కాయ కూరగాయలను ఆహారంగా అందించారు. క్లబ్ అధ్యక్షురాలు వాణి, మంజుల, సంధ్య, శైలజ, రజనీ ఉన్నారు.

నేడు వైద్య శిబిరం ఏర్పాటు

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 30: మద్దూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానిక యునానీ దవాఖాన ఆధ్వర్యంలో నేడు (శనివారం) ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు డాక్టర్ నజియా ఫిర్దోస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

బెజ్జంకి, ఆగస్టు 30 : డీటీఎఫ్ మండల కమిటీని శుక్రవారం ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా పుల్లూరి ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా ఐలేని రవీందర్‌రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలిగా వెంకటలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా తప్పెట ఓదయ్య, కార్యదర్శులుగా సింగిరెడ్డి మనోహర్‌రెడ్డి, గాజుల మహేందర్, ఎండీ మునీర్ అహ్మద్, జిల్లా కౌన్సిలర్లుగా ప్రవీణ్‌కుమార్, బోనాల రాజేందర్, భరత్‌రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్లుగా రాములు, రాజమౌళి, సుమలతలను ఎన్నుకున్నట్లు వివరించారు.

వైద్యుడు అందుబాటులో లేక ఇబ్బందులు

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 30 : మద్దూరు మండలంలోని రేబర్తి పల్లె దవాఖానలో వైద్యుడు స్టువర్టసన్ అందుబాటులో ఉండకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న వేళ వైద్యుడు చుట్టపుచూపుగా విధులకు హాజరువుతున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఒక వేళ వైద్యుడు సెలవుపై వెళితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై లద్నూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుధీర్‌రాజ్‌ను ఫోన్‌లో వివరణ కోరగా, డాక్టర్ స్టువర్ట్‌సన్ రెండు రోజుల పాటు సెలవు పెట్టినట్లు తెలిపారు.

బాలవికాస ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

బెజ్జంకి, ఆగస్టు 30 : మండలంలోని 15 గ్రామాల్లో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 536 మొక్కలను పంపిణీ చేశారు. గ్రామస్తులు మొక్కలను సద్వినియోగం చేసుకోవాలని సంస్థ సభ్యులు కోరారు. మొక్కలు అందించిన వారిలో సంస్థ కో-ఆర్డినేటర్లు అన్నమేరీ, సుజాత, సిబ్బంది ఉన్నారు.

మొక్కలు అందిస్తున్న సంస్థ సభ్యులు

ముమ్మరంగా పంట రుణమాఫీ సర్వే

మిరుదొడ్డి మండలం భూంపల్లిలో వివరాలు నమోదు చేస్తున్న ఏఈవో సత్యన్వేష్, తదితరులు

కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసుకుంటున్న ఏవో రామకృష్ణ

రాయపోల్, ఆగస్టు 30 : రేషన్‌కార్డు లేని కారణంగా రుణమాఫీ కాని రైతులను నిర్ధారణ చేసి అన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను చేపట్టామని మండల వ్యవసాయాధికారి సత్యాన్వేష్ అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మడంలంలోని భూంపల్లి, జంగపల్లి గ్రామాల్లో కుటుంబ సభ్యుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని వివరించారు. ఏఈవో లోహిత్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మద్దూరులో..

మద్దూరు (ధూళిమిట్ట), ఆగస్టు 30 : రేషన్‌కార్డు లేని కారణంగా రుణమాఫీ కానటువంటి రైతులను నిర్ధారిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి బూరెల రామకృష్ణ అన్నారు. శుక్రవారం మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో రైతు కుటుంబ సభ్యుల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు యాప్‌లో అప్‌లోడ్ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మండలంలోని సలాఖపూర్, మర్మాముల, రేబర్తి గ్రామాల్లో ఇప్పటి వరకు 69 మంది రైతుల వివరాలు అప్‌లోడ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో కల్పన పాల్గొన్నారు.

చేర్యాలలో..

చేర్యాల, ఆగస్టు 30 : షరతులు లేకుండా రూ. 2 లక్షల రైతుల రుణాలు మాఫీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఈరి భూమయ్య అన్నారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆంక్షలు పెట్టి రైతులను ఇబ్బందులు పెడుతున్నట్లు తెలిపారు. పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయని పక్షంలో రైతుల పక్షాన పోరాడనున్నట్లు తెలిపారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఎగుర్ల ఎల్లయ్య, మల్లేశం, రాములు, శ్రీధర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

యోగాసనాలు వేస్తున్న క్రీడాకారులు

సిద్దిపేట, ఆగస్టు 30 : యోగాతో మానసిక ప్రశాంతతో పాటు అనేక వ్యాధులను నియంత్రించ వచ్చునని జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట అశోక్ అన్నారు. శుక్రవారం జిల్లా యోగా ఛాంపియన్‌షిప్ పోటీలను సిద్దిపేటలోని శివానుభవ మండపంలో నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ జిల్లాల నుంచి 262 మంది యోగా క్రీడాకారులు పాల్గొన్నారు. ఉద్యోగ జేఏసీ చైర్మన్ గ్యాదరి పరమేశ్వర్, బీఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి కలాల్ శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు రంగాచారి, జిల్లా యోగాసన స్పోర్ట్స్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, యోగా పరిషత్ సభ్యులు తోట సతీశ్, యోగా గురువు కరణం గణేశ్ కుమార్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి రామేశ్వర్‌రెడ్డి, తపస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్‌రెడ్డి, టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి విక్రంరెడ్డి, ఎంఈవో యాదవరెడ్డి తదితరుల పాల్గొన్నారు. ప్రతిభ కనబరిన వారికి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 30 : ధూళిమిట్ట మండలంలోని బెక్కల్ ఆలయ భూములను ఆక్రమించుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆలయ చైర్మన్ మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామస్తులు ధూళిమిట్ట తహసీల్దార్ మధుసూదన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఒగ్గుకథ కళాకారుడు మృతి

చేర్యాల, ఆగస్టు30: చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన కడారి శివయ్య ఒగ్గుకథ కళాకారుడు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. శివయ్య మృతిపట్ల వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కళాకారులు సంతాపాన్ని తెలియజేశారు.

PUBLIC NOTICE

It is informed to public in general that my client Sri Chennuri Jampaiah, Son of Pentaiah, R/o. Siddipet, District: Siddipet had purchased the property of Open Plot bearing No. 10 in Sy.No. 84, area measuring 158.66 Sq.Yds., situated at Old G.P. Lingareddypally, Now merged in Siddipet Municipality, Dist: Siddipet bounded by North: Plot No. 11, South: Indrasena Reddy Plot No. 9, East: Open Place of Adepu Laxminarayana, West: Road 21 Feets acquired through Registered Sale Deed No. 1134/2017, SRO Siddipet, but its Original Link Registered Sale Deed bearing D.No. 1674/2010, SRO Siddipet was lost by him and he obtained certificate bearing No. 152028082418575247 13, Date: 29-08-2024 from PS Begumpet accordingly. If anybody found the said Link Original Document, the same may be hand over in the address given below and the finder will be rewarded suitably.

Sd/- PINNA RAMULU
TS/1799/1988
Advocate & Notary
H.No. 9-4-3, Near Court,
Siddipet, **Cell No. 9849321422.**

భవన నిర్మాణ కార్మికుల ధర్నా

సిద్దిపేట, ఆగస్టు 30 : తెలంగాణ భవన నిర్మాణ వేల్ఫేర్ బోర్డులో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను టెండర్ ద్వారా ఇన్సురెన్స్ కంపెనీలకు అప్పగించాలన్న ప్రతిపాదనను విరమించుకోవాలని జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చొప్పరి రవి కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం వినతి పత్రం అందజేశారు. యూనియన్ నాయకులు సురేశ్, అంతయ్య, బాబు, రాంచంద్రం, రాములు, నారాయణ, రాజయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులకు జరిమానా

సిద్దిపేట టౌన్, ఆగస్టు 30 : మద్యం తాగి వాహనాలు నడిపిన మందు బాబులకు సిద్దిపేట న్యాయస్థానం శుక్రవారం జరిమానా విధించింది. ఈ సందర్భంగా సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో పోలీస్ సిబ్బందితో నర్సాపూర్,ఎంపీడీవో చౌరస్తాలతో పాటు రాజీవ్ రహదారి పై వాహనాల తనిఖీలను నిర్వహించామని తెలిపారు. మద్యం తాగి వాహనాలను నడుపుతున్న 9 మందిని పట్టుకున్నామన్నారు. ఈమేరకు వారిని జడ్జి కాంతారావు ఎదుట హాజరు పర్చగా విచారణ జరిపి రూ.15వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 30 : వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మద్దూరు మండల రేబర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవ్‌జాదవ్ అన్నారు. శుక్రవారం గ్రామంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ పాత్రల్లో నీరు ఎక్కువ కాలం నిల్వ కుండా చూడాలన్నారు. నీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఏఎన్ఎం మల్లోత్రి, ఆశకార్యకర్తలు యశోద, కవిత, కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కుక్కను తప్పించబోయి.. చెట్టును ఢీ కొట్టిన కారు

ఒకరికి తీవ్రగాయాలు

నుజ్జునుజ్జు అయిన కారు

కొండపాక (కుకునూరుపల్లి), ఆగస్టు 30 : కుక్కను తప్పించబోయి చెట్టును కారు ఢీ కొట్టడంతో ఒకరికి తీవ్రగాయాలు కాగా, మరో ఇద్దరికి స్వల్పగాయాలైన సంఘటన శుక్రవారం కుకునూరుపల్లి సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కుకునూరుపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వేంకటేశ్వర్లు, మల్లారెడ్డి, చైతన్య సిద్దిపేట నుంచి కుకునూరుపల్లికి కారులో వస్తున్న క్రమంలో కుకునూరుపల్లి సమీపంలో కుక్క అడ్డురావడంతో తప్పించబోయి అదుపుతప్పి కారు చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో వెంకటేశ్వర్లకు తలకు తీవ్రగాయాలు కాగా, మల్లారెడ్డి, చైతన్యలకు స్వల్పగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది సిద్దిపేట ప్రభుత్వ దవఖానకు తరలించారు.

భక్తిశ్రద్ధలతో బండ్లబోనాలు

అమ్మవారి ఆలయానికి వెళ్తున్న ఎడ్లబండ్లు

చేర్యాల, అగస్టు 30 : పట్టణంలోని మహంకాళి అమ్మవారికి శుక్రవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. పూర్వకాలం ఉంచి మహంకాళి అమ్మవారి బోనాల రోజున బండ్ల కట్టుకొని అమ్మవారి ఆలయం వద్దకు వెళ్లడం గ్రామ సంప్రదాయంగా వస్తున్నది. ఈ క్రమంలో పలువురు రైతులు మొదటగా బండ్లను నీటితో శుభ్రం చేసిన రైతులు మామిడి తోరణాలను కట్టి అలంకరించారు. పట్టణంలోని పెద్దమ్మ గడ్డ ప్రాంతంలోని మహంకాళి అమ్మవారి ఆల యం వద్ద పట్టణ పురోహితులు గ్రామ నాయకులతో కలిసి అమ్మవారికి అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. అమ్మవారికు బో నాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

పారిశుధ్య కార్మికుడికి సేవారత్న పురస్కారం

జాతీయ పురస్కారం అందుకుంటున్న లక్ష్మణ్

హుస్నాబాద్‌రూరల్, ఆగస్ట్ 30: మండలంలోని పొట్లపల్లి గ్రామానికి చెందిన బోనగిరి లక్ష్మణ్ సేవా రత్న జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. శుక్రవారం విజయవాడలో తెలుగు భాషా దినోత్సవం, గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా బీజేపీ టీచర్ సెల్ ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాల అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. కార్మిక రంగంలో లక్ష్మణ్ గ్రామానికి చేస్తున్న సేవలను గుర్తించి జాతీయ అవార్డును సంస్థ అందించింది. ఈ అవార్డును ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వేద కవి జొన్నవిత్తుల రామలింగేశ్వరావు, బీజేపీ టీచర్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు వల్లి నాగేశ్వర్ చేతుల మీదుగా అందుకున్నారు. లక్ష్మణ్ జాతీయ పురస్కారాన్ని అందుకోవడంపై మాజీ సర్పంచ్ దేవసాని సుశీల, వైస్ ఎంపీపీ దేవసాని నిర్మల, కానుగుల మోహన్, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

నీలకంఠేశ్వరాలయంలో కుంకుమార్చన

కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

సిద్దిపేట, ఆగస్టు 30 : శ్రావణ శుక్రవారం సందర్భంగా గౌరీమాతకు కుంకుమార్చన చేస్తే అంతా శుభమే జరుగుతందని ఆలయ ఆర్చకులు రంజిత్ కుమార్, ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండ్ల యెగీశ్వర్ అన్నారు. చివరి శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయంలో నీలకంఠ సమాజం ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. మహిళా భక్తులు భారీగా తరలివచ్చారు.

వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

వర్గల్, ఆగస్టు 30 : వర్గల్ మండలం అంబార్‌పేటలో 20 రోజుల కింద వరుస దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని గౌరారం పోలీస్‌లు చాకచక్యంగా పట్టుకున్నారు. గౌరారం ఎస్సై కరుణాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వర్గల్ మండలంలోని అంబార్‌పేట గ్రామంలో ఈ నెల 9న అర్ధరాత్రి సమయం లో తాళాలు వేసిన ఇండ్లే లక్ష్యంగా వరుసగా పది ఇండ్లల్లో దొంగతనం జరిగింది. ఇదే విషయమై బాధితుల ఫిర్యాదు మేరకు పోలీస్‌స్టేషన్‌లో కేసు కూడా నమోదు చేశారు. శుక్రవారం శాకారం చౌరస్తా వద్ద తనిఖీలు చేపడుతున్న క్రమంలో అంబార్‌పేట గ్రామానికి చెందిన రాజు (29) తాను చేసిన నేరాలను అంగీకరించడంతో ఒక మోటర్‌సైకిల్, తులం బాంగారం, 64 తులాల వెండి, రూ.18 వేల నగదు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

గ్రామాల్లో హెల్త్‌క్యాంపులు ఏర్పాటు చేయాలి

కొమురవెల్లి మెడికల్ ఆఫీసర్‌కు వినతి పత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

కొమురవెల్లి, ఆగస్టు 30 : మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు సీజనల్ వ్యాధులతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అన్ని గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో కొమురవెల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆ